# ప్లే ఆఫ్స్‌కు వెళ్లే నాలుగు టీమ్స్ ఇవే తేల్చి చెప్పేసిన అంబటి రాయుడు

ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో లీగ్ మ్యాచ్‌లు ముగింపు దశకు చేరుకున్నాయి. చాలా జట్లు ఇప్పటికే 10 మ్యాచ్‌లు ఆడాయి. టోర్నీలో కొన్ని మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి. సీఎస్‌కే తప్ప, మిగతా జట్లన్నీ ప్లేఆఫ్ రేసులో ఉన్నాయి. ప్లేఆఫ్ రేసులో ఉన్న జట్లలో ఏ జట్లు తదుపరి రౌండ్‌కు చేరుకుంటాయో సీఎస్‌కే మాజీ ఆటగాడు అంబటి రాయుడు అంచనా వేశాడు.

ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో లీగ్ మ్యాచ్‌లు ముగింపు దశకు చేరుకున్నాయి. చాలా జట్లు ఇప్పటికే 10 మ్యాచ్‌లు ఆడాయి. టోర్నీలో కొన్ని మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి. సీఎస్‌కే తప్ప, మిగతా జట్లన్నీ ప్లేఆఫ్ రేసులో ఉన్నాయి. ప్లేఆఫ్ రేసులో ఉన్న జట్లలో ఏ జట్లు తదుపరి రౌండ్‌కు చేరుకుంటాయో సీఎస్‌కే మాజీ ఆటగాడు అంబటి రాయుడు అంచనా వేశాడు.

గుజరాత్ టైటాన్స్: అంబటి రాయుడు చెప్పిన దాని ప్రకారం, ఈసారి గుజరాత్ టైటాన్స్ ప్లేఆఫ్‌లోకి ప్రవేశించడం ఖాయం. ఆడిన 9 మ్యాచ్‌ల్లో 6 విజయాలు నమోదు చేసిన శుభ్‌మాన్ గిల్ నేతృత్వంలోని జిటి జట్టు తదుపరి మ్యాచ్‌ల ద్వారా ప్లేఆఫ్‌కు చేరుకుంటుందని రాయుడు అన్నారు. గుజరాత్ టైటాన్స్: అంబటి రాయుడు చెప్పిన దాని ప్రకారం, ఈసారి గుజరాత్ టైటాన్స్ ప్లేఆఫ్‌లోకి ప్రవేశించడం ఖాయం. ఆడిన 9 మ్యాచ్‌ల్లో 6 విజయాలు నమోదు చేసిన శుభ్‌మాన్ గిల్ నేతృత్వంలోని జిటి



జట్టు తదుపరి మ్యాచ్‌ల ద్వారా ప్లేఆఫ్‌కు చేరుకుంటుందని రాయుడు అన్నారు. పంజాబ్ కింగ్స్: శ్రేయాస్ అయ్యర్ నేతృత్వంలోని పంజాబ్ కింగ్స్ జట్టు కూడా తదుపరి దశకు చేరుకుంటుంది. పంజాబ్ కింగ్స్ జట్టు 10 మ్యాచ్‌ల్లో 13 పాయింట్లు సాధించిందని, కాబట్టి ప్లేఆఫ్ పోటీలో పంజాబ్ జట్టు కోసం మనం కూడా ఎదురుచూడవచ్చని అంబటి రాయుడు అన్నారు. పంజాబ్ కింగ్స్: శ్రేయాస్ అయ్యర్ నేతృత్వంలోని పంజాబ్ కింగ్స్ జట్టు కూడా తదుపరి దశకు చేరుకుంటుంది. పంజాబ్ కింగ్స్ జట్టు 10 మ్యాచ్‌ల్లో 13 పాయింట్లు సాధించిందని, కాబట్టి ప్లేఆఫ్ పోటీలో పంజాబ్ జట్టు కోసం మనం కూడా ఎదురుచూడవచ్చని అంబటి రాయుడు అన్నారు.

ముంబై ఇండియన్స్: హార్దిక్ పాండ్యా నేతృత్వంలోని ముంబై ఇండియన్స్ జట్టు, ప్రారంభ వైఫల్యాలను ఎదుర్కొన్నప్పటికీ, ఆ తర్వాత వరుసగా 5 మ్యాచ్‌ల్లో గెలిచింది. 10 మ్యాచ్‌ల్లో 12 పాయింట్లు సాధించిన ముంబై ఇండియన్స్ తదుపరి మ్యాచ్‌ల ద్వారా కూడా ప్లేఆఫ్‌కు చేరుకుంటుందని రాయుడు అన్నారు. ముంబై ఇండియన్స్: హార్దిక్ పాండ్యా నేతృత్వంలోని ముంబై ఇండియన్స్ జట్టు, ప్రారంభ వైఫల్యాలను ఎదుర్కొన్నప్పటికీ, ఆ తర్వాత వరుసగా 5 మ్యాచ్‌ల్లో గెలిచింది. 10 మ్యాచ్‌ల్లో 12 పాయింట్లు సాధించిన ముంబై ఇండియన్స్ తదుపరి మ్యాచ్‌ల ద్వారా కూడా ప్లేఆఫ్‌కు చేరుకుంటుందని రాయుడు అన్నారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు: ఈ ఏడాది ఐపీఎల్‌లో ఆర్‌సీబీ జట్టు అద్భుతంగా రాణిస్తోంది. రాయల్స్ ఇప్పటికే 10 మ్యాచ్‌ల్లో 7 విజయాలతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. అందువల్ల, ఈ ఏడాది ప్లేఆఫ్స్‌లో ఆర్‌సిబి ఖచ్చితంగా కనిపిస్తుందని అంబటి రాయుడు అన్నారు.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు: ఈ ఏడాది ఐపీఎల్‌లో ఆర్‌సీబీ జట్టు అద్భుతంగా రాణిస్తోంది. రాయల్స్ ఇప్పటికే 10 మ్యాచ్‌ల్లో 7 విజయాలతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. అందువల్ల, ఈ ఏడాది ప్లేఆఫ్స్‌లో అంబటి రాయుడు అన్నారు.

# 14 ఏళ్ళ సెన్సేషన్ కి పంచ్ ఇచ్చిన ఇండియన్ మాజీ బాక్సర్



భారత క్రికెట్‌లో వయసు మోసం విషయంలో మరోసారి చర్చ మొదలైంది. ఈసారి దాని కేంద్రబిందువుగా నిలిచిన పేరు, రాజస్థాన్ రాయల్స్ యువ బ్యాట్స్‌మన్ వైభవ్ సూర్యవంశీ. ఇటీవల గుజరాత్ టైటాన్స్‌పై జరిగిన మ్యాచ్‌లో కేవలం 14 సంవత్సరాల వయసులోనే సెంచరీ కొట్టి రికార్డులను తిరగరాశాడు. అయితే అతని ఈ అద్భుత ప్రదర్శనపై ప్రశంసలతోపాటు అనుమానాలూ మొదలయ్యాయి. భారత మాజీ బాక్సర్, ఒలింపిక్ కాంస్య పతక విజేత విజేందర్ సింగ్ ఈ అంశంపై స్పందిస్తూ, "భాయ్, అజ్ కల్ ఉమర్ చోటీ కర్ కె క్రికెట్ మే భీ ఖేల్నే లాగే," అంటూ సోషల్ మీడియాలో వ్యాఖ్యానించారు. అంటే "ఇప్పుడిక క్రికెట్ ల్లో కూడా వయస్సు తగ్గించుకుని ఆడటం మొదలైంది" అని ఆయన ఏదో సంకేతమిచ్చారు. ఇది నేరుగా పేరు చెప్పకపోయినా, వైభవ్ సూర్యవంశీపై కామెంట్ చేశాడా? అని నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. సోషల్ మీడియాలో పలువురు వినియోగదారులు వైభవ్ వయస్సుపై అనుమానం వ్యక్తం చేశారు. కొందరు అతని ఇంటర్వ్యూల వీడియోలను ఉటంకిస్తూ, అతను చెప్పిన దానికంటే పెద్దవాడిగా కనిపిస్తున్నాడని వ్యాఖ్యానించారు. "ఇది 3-4 ఏళ్ల నాటి వీడియో, అందులో అతను తన వయస్సు కంటే చిన్నవాడిగా కనిపించలేదని చెప్పాడు. ఈ విషయాన్ని బీసీసీఐ సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేయాలి. వయస్సు మోసం నిరూపితమైతే నిషేధం విధించాలి" అని ఓ యూజర్ స్పష్టం చేశాడు. మరొకరు, "వయస్సు మోసం అయినా, 15-16 ఏళ్ల వయస్సులో అంత పవర్ హిట్టింగ్ చేయడం అద్భుతం" అంటూ చర్చను మరింత వేడెక్కించారు.

ఈ నేపథ్యంలో, వయస్సు మోసం భారత క్రీడా రంగాన్ని తొలితరం నుంచే వెంటాడుతున్న సమస్యగా మారింది. ముఖ్యంగా జూనియర్ స్థాయిలో ఇటువంటి మోసాలు జరిగినప్పుడు న్యాయమైన అవకాశాలు కోల్పోతున్న ఇతర యువ ప్రతిభావంతుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది. దీనిని అరికట్టేందుకు బీసీసీఐ గతంలో బలమైన ధృవీకరణ విధానాలను తీసుకువచ్చింది. అయినా, పలు సందర్భాల్లో మోసాలు బయటపడుతూనే ఉన్నాయి. ఇంతలో, అతి పిన్న వయసులో సెంచరీ సాధించిన ఘనతను సూర్యవంశీ అందుకున్నా, వాస్తవంగా అతను 14 సంవత్సరాల వయసులో ఉన్నాడా? అనే ప్రశ్న మాత్రం ఇప్పటికీ సమాధానం కోసం ఎదురుచూస్తోంది. 14 సంవత్సరాల 32 రోజుల వయసులో ఐపీఎల్‌లో సెంచరీ చేసిన అతి చిన్న వయస్కుడిగా నిలిచిన వైభవ్, ఈ రికార్డుతో పాటు వివాదాన్ని కూడా ఆకర్షించాడు. ఇక దీనిపై బీసీసీఐ ఎలా స్పందిస్తుందో చూడాల్సి ఉంది. వయస్సు నిజమైతే ఇది ఒక అద్భుత విజయంగా నిలుస్తుంది, లేదంటే మారే అవకాశం ఉంది

# పెరిగిన ఏటీఎమ్ విత్‌డ్రా చార్జీలు నేటి నుంచి కొత్త రూల్స్

ఇంటర్నెట్ డెస్క్: ఏటీఎమ్ సేవలకు సంబంధించి నేటి నుంచి కొత్త చార్జీలు అమల్లోకి వచ్చాయి. అదనపు ఏటీఎమ్ ట్రాన్సాక్షన్లకు ఒక లావాదేవీకి రూ.23 చొప్పున చార్జీని బ్యాంకులు వసూలు చేయొచ్చని రిజర్వ్ బ్యాంక్ ఇటీవల వెల్లడించింది. గతంలో అదనపు ట్రాన్సాక్షన్ చార్జీ రూ.21గా ఉండగా ప్రస్తుతం దీన్ని బ్యాంకులు రూ.23కు పెంచేందుకు ఆర్‌బీఐ అనుమతించింది. నేటి నుంచే ఈ చార్జీలు అమల్లోకి వచ్చాయి. "ఉచిత ట్రాన్సాక్షన్లకు మించి జరిపే ప్రతి ఏటీఎమ్ ట్రాన్సాక్షన్లకు కస్టమర్లు రూ.23 చెల్లించాల్సి ఉంటుంది. మే 1 నుంచి ఈ కొత్త చార్జీలు అమల్లోకి వస్తాయి" అని ఆర్‌బీఐ ఓ ప్రకటనలో తెలిపింది. ఆర్‌బీఐ ప్రకటన ప్రకారం ఈ కొత్త నిబంధనలు.. రీజినల్ రూరల్ బ్యాంక్స్, కోఆపరేటివ్ బ్యాంకులు, అధీకృత ఏటీఎమ్ ఆపరేటర్లు, కార్డు పేమెంట్ నెట్వర్క్, వైట్ లేబుల్ ఏటీఎమ్‌లతో పాటు అన్ని కమర్షియల్ బ్యాంకులకు



వర్తిస్తాయి. తాజా నిబంధనల ప్రకారం, ప్రతి కస్టమర్‌కు తమ సొంత బ్యాంకు ఏటీఎమ్‌ల్లో నెలకు ఐదు నగదు, నగదేతర లావాదేవీలు ఉంటాయి. మెట్రో నగరాల్లోని వారికి ఇతర బ్యాంకుల్లో మరో మూడు ఉచిత ట్రాన్సాక్షన్లు ఉంటాయి. నాన్ మెట్రో నగరాల్లో సొంత బ్యాంకు ఎటీఎమ్‌లో ఐదు ఉచిత ట్రాన్సాక్షన్లు, ఇతర బ్యాంకుల్లో మరో ఐదు ఉచిత ట్రాన్సాక్షన్లు ఉంటాయి. ఈ పరిమితి దాటితే బ్యాంకులు కస్టమర్ల నుంచి ప్రతి ట్రాన్సాక్షన్‌కు రూ.23 చార్జీని వసూలు చేస్తాయి. ఇది ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్లతో (నగదు డిపాజిట్, విత్‌డ్రాల్) పాటు నాన్ ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్‌లకు (బ్యాంకు బ్యాలెన్స్ చెకింగ్, ఏటీఎమ్ పిన్ మార్పు వంటివి) వర్తిస్తుంది. ఇక క్యాష్ రీసైక్లర్ మెషీన్లకు సంబంధించి నగదు డిపాజిట చేసే లావాదేవీలకు ఈ నిబంధనలు వర్తించవుఇక ఏటీఎమ్ ఇంటర్‌ఛేంజ్ ఫీజును ఏటీఎమ్ నెట్వర్క్ నిర్ణయిస్తుందని ఆర్‌బీఐ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్లకు ఇంటర్‌ఛేంజ్ ఫీ రూ.19గా, నాన్ ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్‌లకు రూ.7గా ఉంది. తమ కస్టమర్లు మరో బ్యాంకు ఏటీఎమ్‌లను వినియోగించినందుకు బ్యాంకులు ఈ చార్జీని చెలిస్తుంటాయి.

# ఆ కారు కంపెనీని గర్వపడేలా చేసింది



8 నెలల క్రితం విడుదల చేసిన ఎలక్ట్రిక్ కారు విండ్సర్ కంపెనీకి అదృష్టంగా మారింది. ఈ కారు విడుదలైనప్పటి నుండి కంపెనీ అమ్మకాలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. ఏప్రిల్ 2025 నెలలో 5,829 కార్లను విక్రయించినట్లు మోటార్ ఇండియా నివేదించింది. ఇది ఏప్రిల్ 2024లో అమ్ముడైన 4,725 యూనిట్ల కంటే 23 శాతం ఎక్కువ. సెప్టెంబర్ 2024లో ప్రారంభించిన విండ్సర్ బలమైన డిమాండ్ కారణంగా ఈ అమ్మకాలు పెరిగాయని కంపెనీ తెలిపింది. విండ్సర్ ఈవీ ప్రారంభించినప్పటి నుండి 20,000 యూనిట్లకు పైగా అమ్ముడయ్యాయని కార్ల తయారీదారు తెలిపారు. ఎంజీ విండ్సర్ ఈవీ అనేది ఎంజీ మోటార్ ఇండియా నుండి వచ్చిన కొత్త మోడల్. విండ్సర్ కాకుండా కార్ల తయారీదారు గ్లోస్టర్ వంటి అనేక ప్రసిద్ధ వాహనాలను విక్రయిస్తాడు. ఆ కంపెనీ ఎంజీ సైబర్‌స్టర్, ఎలక్ట్రిక్ మాజెస్టర్‌లను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. దీనితో పాటు విండ్సర్ పెద్ద బ్యాటరీ ప్యాక్‌తో కూడిన వెర్షన్‌ను కూడా విడుదల చేయబోతోంది. దీనిని ఈ నెలలో ప్రారంభించవచ్చు. విండ్సర్ యూనిట్ పెద్ద బ్యాటరీ ప్యాక్‌ను పొందుతుందని భావిస్తున్నారు. ప్రస్తుత మోడల్‌తో పోలిస్తే ఇది ఎలక్ట్రిక్ కారు పరిధిని పెంచుతుంది. ఎంజీ విండ్సర్ ఈవీ అప్‌డేట్ చేసిన వెర్షన్ ఎలక్ట్రిక్ కారు డైమెన్షనల్ బొమ్మలలో ఎటువంటి మార్పు లేకుండా వస్తుంది. అయితే, ఇది కొత్త అల్లాయ్ వీల్ డిజైన్‌తో రావచ్చు. భారతదేశంలో విండ్సర్ ప్రారంభ ధర రూ.9.99 లక్షలు. అయితే, ఈ ధరకు, మీరు సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌తో బ్యాటరీని విడిగా కొనుగోలు చేయాలి. దీని ధర రూ. 3.5/కి.మీ. ఈ కారులోని టాప్ మోడల్ ఆన్-రోడ్ ధర రూ.17 లక్షల వరకు ఉంటుంది. విండ్సర్ లాంగ్ రేంజ్ వెర్షన్‌కు శక్తినిచ్చేది 50.6 బ్యాటరీ ప్యాక్. ఇది పూర్తి ఛార్జ్‌పై 460 కిలోమీటర్ల పరిధిని అందిస్తుంది. ఇది సమానం. ప్రస్తుత మోడల్ లాగా దీనికి మోటారు ఉంటుందో లేదో స్పష్టంగా లేదు. ప్రస్తుత కాన్ఫిగరేషన్‌లో విండ్సర్ ఫ్రంట్ వీల్ డ్రైవ్ మోటార్ గరిష్టంగా 131.3 శక్తిని, 200 గరిష్ట టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ గరిష్ట వేగం గంటకు 175 కిలోమీటర్లు అని కంపెనీ పేర్కొంది. ఈ ఏడు గంటల్లో 20-100 శాతం ఛార్జ్ అవుతుంది. డీసీ ఫాస్ట్ ఛార్జర్‌తో 30 నిమిషాల్లో 30 శాతం నుండి 80 శాతం వరకు ఛార్జ్ చేయవచ్చు.

# ఎలోన్ మస్క్ కుర్చీ ఖాళీ అవుతోందా టెస్లా బోర్డు కొత్త నియమించనుందా

ప్రపంచంలో అత్యంత చర్చనీయాంశమైన కంపెనీలలో ఒకటైన టెస్లాలో పెద్ద మార్పు సంకేతాలు కనిపిస్తున్నాయి. నిజానికి ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా తన కొత్త కోసం వెతుకులాట ప్రారంభించింది. రాయిటర్స్ నివేదిక ప్రకారం.. దాదాపు ఒక నెల క్రితం టెస్లా బోర్డు సభ్యులు కంపెనీ ప్రస్తుత ఎలోన్ మస్క్ వారసుడిని కనుగొనడానికి అనేక ఎగ్జిక్యూటివ్ సెర్చ్ సంస్థలను సంప్రదించారు. అయితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలో కీలకంగా మారిన ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్‌ను టెస్లా సీఈఓ బాధ్యతల నుంచి తప్పించాలని కంపెనీ బోర్డు భావిస్తున్నట్లు సమాచారం. ట్రంప్ పరిపాలనలో మస్క్ ప్రమేయం పెరుగుతున్నందున బోర్డు ఈ ప్రయత్నం ప్రారంభించిందని కూడా నివేదిక ద్వారా సమాచారం. మస్క్ వాషింగ్టన్‌లో ఎక్కువ సమయం గడుపుతున్నాడు. నెలల తర్వాత మార్చిలో జరిగిన ఆల్-హ్యాండ్స్ సమావేశంలో చివరిసారిగా మస్క్‌ను చూశామని ఉద్యోగులు చెబుతున్నారు. వ్యాపార సామ్రాజ్యంపై దృష్టి సారిస్తాం:

అదే సమయంలో మస్క్ తన భాగస్వామ్యానికి సంబంధించి గత వారం ఒక ప్రకటన కూడా ఇచ్చారు. ట్రంప్ పరిపాలనా పనులపై గడిపే సమయాన్ని గణనీయంగా తగ్గిస్తారని, తన వ్యాపార సామ్రాజ్యంపై ఎక్కువ దృష్టి పెడతారని ఆయన అన్నారు. మస్క్ ప్రస్తుతం %ఖూ% డిపార్ట్‌మెంట్ ఆఫ్



గవర్నమెంట్ ఎఫిషియెన్సీ కింద ఫెడరల్ ఉద్యోగాలను తగ్గించే కార్యక్రమానికి నాయకత్వం వహిస్తున్నాడు. అదే సమయంలో ఈ కాలంలో టెస్లా ఎలక్ట్రిక్ కార్ల అమ్మకాలు కూడా తగ్గుతున్నాయి. దీని కారణంగా ఇన్వెంటరీ పెరుగుతోంది.

ఖండించిన మస్క్..ఇదిలా ఉండగా, టెస్లా కంపెనీ మస్క్ స్థానంలో కొత్త సీఈవోను నియమించాలని బోర్డు భావిస్తోందని, అందుకు ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయని వాల్‌స్ట్రీట్ జర్నల్ ప్రచురించిన కథనాన్ని ఎలాన్ మస్క్ 'ఎక్స్' వేదికగా ఖండించారు. దీనిని మస్క్ కొట్టిపారేశారు. ఇవి తప్పుడు కథనాలు అని అన్నారు.

## పంజాబ్ కింగ్స్ డగౌట్ వైపు చూస్తూ ఏం చేశాడంటే



చెన్నైలోని చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. చెన్నై సూపర్ కింగ్స్ ఆటగాడు సామ్ కరన్ వ్యవహరించిన తీరు నెట్టింట చర్చనీయాంశంగా మారింది. సామ్ కరన్ గతంలో పంజాబ్ కింగ్స్ జట్టుకు ఆడాడు. ఆ జట్టుకు నాయకత్వం కూడా వహించాడు. అయితే సామ్ కరన్‌ను పంజాబ్ కింగ్స్ రిటెయిన్ చేసుకోలేదు. మెగా వేలంలో కూడా అతడి పట్ల ఆసక్తి ప్రదర్శించలేదు. దీంతో అతడిని చెన్నై సూపర్ కింగ్స్ దక్కించుకుంది చెన్నై సూపర్ కింగ్స్ తరఫున కూడా సామ్ కరన్ ఈ ఏడాది మెరుగైన ప్రదర్శనేం చేయలేదు. అయితే బుధవారం జరిగిన మ్యాచ్‌లో మాత్రం సత్తా చాటాడు. 47 బంతుల్లోనే 88 పరుగులు చేసి చెన్నై భారీ స్కోరు చేయడంలో కీలక పాత్ర పోషించాడు. హాఫ్ సెంచరీ పూర్తి కాగానే సామ్ కరన్ కాస్త ఉద్వేగానికి లోనయ్యాడు. పంజాబ్ డగౌట్ వైపు చూస్తే ఫోన్ కాల్ అన్నట్టు సంజ్ఞలు చేశాడు. అలాగే అతడు అవుటై వెళ్తున్నప్పుడు పంజాబ్ డగౌట్ వైపు చూస్తూ తల ఊపుకుంటూ వెళ్లాడు. ఆ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడుతున్న సామ్ కరన్‌కు ఈ సీజన్‌లో ఇప్పటివరకు 4 మ్యాచ్‌లు మాత్రమే ఆడే అవకాశం వచ్చింది. ఈ సీజన్‌లో ఇతడికి ఇదే తొలి హాఫ్ సెంచరీ. 48 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న చెన్నైను తన హాఫ్ సెంచరీతో ఆదుకున్నాడు. అయితే ఈ మ్యాచ్‌లో చెన్నై ఓటమి పాలు కావడంతో సామ్ కరన్ హాఫ్ సెంచరీ పోరాటం వృథా అయింది.

## పన్ను చెల్లింపుదార్లకు అలర్ట్ ఎల్‌టీసీజీ రూ.1.25 లక్షల లోపు ఉంటే




మీరు పన్ను చెల్లిస్తుంటారా షేర్లు అమ్మితే లాభాలు వచ్చాయా? అయితే, మీకో గుడ్ న్యూస్! రూ.1.25 లక్షల లోపు లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ (ఎల్‌టీసీజీ.. షేర్లు, వంటివి విక్రయించగా వచ్చిన లాభం) ఉన్న వారు ఇకపై ఐటీఆర్-1 (సహజ్) లేదా ఐటీఆర్-4 (సుగమ్) ద్వారా ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్నులు దాఖలు చేయొచ్చని సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ (సీటీబీటీ) తాజాగా వెల్లడించింది.

ఇప్పటివరకూ ఎల్‌టీజీసీ ఎంత స్వల్పంగా ఉన్నా పన్నుచెల్లింపుదార్లు సంక్లిష్టమైన ఐటీఆర్-2 ద్వారా రిటర్నులు దాఖలు చేయాల్సి వచ్చేది. దీంతో, చిన్న మదుపర్లు, జీతాలు పొందే ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఇక వార్షిక ఆదాయం 50 లక్షల లోపు ఉన్నవారికి మాత్రమే ఈ మినహాయింపు వర్తిస్తుందని సీటీబీటీ పేర్కొంది. సెక్షన్ 112ఏ పరిధిలోని ఎల్‌టీసీజీ అంటే.. ఈక్విటీ షేర్లు, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్, బిజినెస్ ట్రస్ట్ యూనిట్స్, ఇతరత్రా విక్రయాలపై వచ్చిన లాభాలకే ఇది వర్తిస్తుందని వెల్లడించింది.

సీటీబీటీ ప్రకటన ప్రకారం, ఎల్‌టీసీజీ రూ.1.25 లక్షల కంటే ఎక్కువ ఉంటే ఎప్పటిలాగే ఐటీఆర్-2 లేదా ఐటీఆర్ -3 రిటర్నులు దాఖలు చేయాల్సి ఉంటుంది. స్వల్పకాలిక క్యాపిటల్ గెయిన్స్, స్థిరాస్థుల అమ్మకం ద్వారా లాభాలు, గతేదాడి నష్టాలను క్యారీ ఫార్వర్డ్ చేసిన సందర్భాల్లోనూ యథాప్రకారం మునుపటి పద్ధతిలోనే ఐటీఆర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ నిర్ణయంతో చిన్న మదుపర్లు, ఉద్యోగులకు మేలు చేకూరనుంది. ఐటీఆర్ ఫైలింగ్ సులభతరం కానుంది. తాజా నిర్ణయంతో పన్ను చెల్లింపుదార్లపై భారం తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఉద్యోగులు, చిన్న వ్యాపారులు స్వచ్ఛందంగా పన్ను చెల్లించేందుకు ప్రోత్సాహకంగా ఉంటుందని చెబుతున్నారు. ఇలాంటి సడలింపులు కారణంగా ఐటీఆర్ ఫైలింగ్‌లో పొరపాట్లు కూడా తగ్గుతాయని అంటున్నారు.

## రికార్డు స్థాయిలో ఆధార్ ప్రామాణీకరణలు




గత ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో రికార్డు స్థాయిలో ఆధార్ ప్రామాణీకరణలు జరిగాయి. 2024-25లో ఆధార్ ప్రామా ణీకరణల సంఖ్య 2,707 కోట్ల మార్కును దాటుతుందని అంచనా. మార్చి చివరి నెలలోనే 247 కోట్ల ఆధార్ లావాదేవీలు జరిగాయి. ఆధార్ వ్యవస్థను ప్రవేశపెట్టినప్పటి నుండి ప్రామాణీకరణ పరిమాణం 14,800 కోట్లకు చేరుకుంది. ప్రభుత్వం విడుదల చేసిన సమాచారం నుండి ఇది వెల్లడైంది. ఆధార్ ప్రామాణీకరణ అంటే ఏమిటిఆధార్ ప్రామాణీకరణ అనేది వ్యక్తుల ప్రత్యేక గుర్తింపును వారి ఆధార్ నంబర్‌ని ఉపయోగించి ధృవీకరించే ప్రక్రియ. ఆధార్ పత్రాలు అవసరమయ్యే వివిధ సేవలను యాక్సెస్ చేయడానికి, ఆధార్ పత్రాలను ధృవీకరించడానికి ఆధార్‌తో లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌కు వస్తుంది. దాని ద్వారా ఆధార్ ప్రామాణీకరణ జరుగుతుంది.

## చాహల్ 2.0.. ఫామ్.. కెరీర్ స్టాట్స్ పర్సనల్ లైఫ్



బక్కపల్చని శరీరంతో.. బంతిని గిరగిరా తిప్పుతూ... వికెట్లు పడగొడుతూ.. 2017 నుంచి మూడునాలుగేళ్లు టీమ్ ఇండియాలో కీలక బౌలర్ గా సేవలందించాడు యుజువేంద్ర చాహల్.. అదే సమయంలో కొరియోగ్రాఫర్, సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్ ధనశ్రీ వర్మనూ వివాహం చేసుకున్నాడు. అంతా బాగుంటే అది జీవితం ఎందుకవుతుంది..? మొత్తం తలకిందులైంది. మరో స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ తో కలిసి వికెట్ల మీద వికెట్లు తీస్తూ టీమ్ ఇండియాలో రెగ్యులర్ సభ్యుడైన చహల్.. అనూహ్యంగా ఫామ్ కోల్పోయాడు.. దీంతో టీమ్ ఇండియాకు దూరమయ్యాడు. 2016 నుంచి 72 వన్డేలు, 80 టి20లు ఆడిన అతడు ఏడాదిన్నర నుంచి జట్టుకు దూరమయ్యాడు. దాదాపు ఏడాది నుంచి ధనశ్రీ వర్మతోనూ సఖ్యతగా లేడు. చివరకు నెల కిందట వీరిద్దరికీ విడాకులు మంజూరయ్యాయి. ఇలా అటు క్రికెట్ కెరీర్, ఇటు పర్సనల్ లైఫ్ లోనూ తీవ్ర సంక్షోభంలో ఉన్న చాహల్ ప్రస్తుత ఐపీఎల్ లో మాత్రం వాటన్నిటినీ వెనక్కునెట్టేలా బౌలింగ్ చేస్తున్నాడు. బుధవారం చెన్నై సూపర్ కింగ్స్ పై హ్యాట్రిక్ సహా ఒకే ఓవర్ లో నాలుగు వికెట్లు తీసిన చాహల్.. ఈ సీజన్ లో ఇప్పటివరకు 13 వికెట్లు పడగొట్టాడు. దీంతోనే చాహల్ 2.0 మొదలైందని అంటున్నారు. గతంలో కంటే ఫ్రెష్ గా కనిపిస్తున్న చాహల్.. తాజా ప్రదర్శనతో ఒక ఓవర్లో అత్యధిక సార్లు నాలుగు వికెట్లు తీసిన బౌలర్ గా రికార్డులకు ఎక్కాడు, ఐపీఎల్ లో అత్యధికంగా 9 సార్లు నాలుగు అంతకంటే ఎక్కువ వికెట్లు సాధించాడు.

## అదిరిపోయే ఫీచర్స్‌తో మోటరోలా ఎడ్జ్ 60 ప్రో వచ్చేసింది




భారతదేశంలో ఈ వారంలో కొత్త ఫోన్ మోటరోలా ఎడ్జ్ 60 ప్రో విడుదలైంది. మీడియాటెక్ డైమెన్సిటీ చిప్‌సెట్ ఈ కొత్త ఫోన్‌కు పవర్ జనరేటర్ లా పనిచేస్తుంది. ఇందులో ట్రిపుల్ కెమెరా సెటప్, ఆండ్రాం ఐడ్ 15 ఆధారంగా హలో యూజర్ ఇంటర్‌ఫేస్ కూడా ఉంది. ఇది ఫాస్ట్ ఛార్జింగ్ బ్యాటరీ, పోల్డ్ డిస్‌ప్లేను కలిగి ఉంది. ఎడ్జ్ 60 ప్రోలో లేటెస్ట్ అప్డేట్స్ ఎన్నో ఉన్నాయి. ఇది 6.7 అంగుళాల, క్వాడ్-కర్వ్డ్ పోల్డ్ స్క్రీన్‌ను కలిగి ఉంది. ఇది 120 రిఫ్రెష్ రేట్, 4,500 మాక్సిమం బ్రైట్ నెస్ ను కలిగి ఉంది. ఈ గాడ్జెట్ బరువు దాదాపు 186 గ్రాములు. దీన్ని రక్షించడానికి స్క్రీన్ కార్నింగ్ గొరిల్లా గ్లాస్ ఏర్పాటు చేశారు. ఈ ఫోన్ కి మోటరోలా నాలుగు సంవత్సరాల భద్రతా ప్యాచ్‌లు, మూడు అప్‌గ్రేడ్‌లతో అందిస్తోంది. మోటరోలా ఎడ్జ్ 60 ప్రో: కెమెరామోటరోలా కంపెనీ ఈ ఫోన్ లో ఇమేజింగ్ కోసం ట్రిపుల్ కెమెరా సెటప్ చేసింది.

